

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | సోమవారం | నవంబర్ 27,2023 | www.navatelangana.com

కొల్లాపూర్ లో బర్రెలక్కకు

పెరుగుతున్న మద్దతు

- నిరుద్యోగుల ఆగ్రహానికి బర్రెలక్క రుజువు
- కొల్లాపూర్ నుంచి ఆమె పోటీని స్వాగతిస్తున్న యువత
- జాతీయ పార్టీల్లో వణుకు
- అధికార పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం



తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది. లక్షల రూపాయలు ఖర్చు చేసి ఉన్నత విద్యను చదివి వేల రూపాయల పెట్టుబడి పెట్టి కోచింగ్ లో శిక్షణ పొంది ఉద్యోగాల కోసం ఎదురుచూసిన యువతకు నిర్లక్ష్యమే మిగిలింది.అందుకే కొల్లాపూర్ శాసనసభ నియోజకవర్గానికి ఓ నిరుద్యోగ మహిళ మామినేషన్ వేసి విస్తతంగా ప్రచారం నిర్వహిస్తోంది. ఆమె నామినేషన్ వేసింది. మొదలు ప్రచారం చేస్తున్న క్రమంలో అడుగడుగున ఆటంకాలు సష్టిస్తున్నప్పటికీ ఆమెకు అనూహ్య స్పందన వస్తోంది. అనేక సామాజిక వర్గాల నుండి సంపూర్ణ మద్దతుతో పాటు గెలుపు పై భరోసా కల్పిస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మిగతా 4 పేజీలో...

మతోన్మాద శక్తులను చిత్తుగా ఓడించాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ -కల్వకుర్తి

కులాలు, మతాల మధ్య చిచ్చు రాజకీయంగా పబ్బం గడుపుతున్న బిజెపి మతోన్మాద శక్తులను అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో బిజెపిని ప్రజలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులను నరేంద్ర మోడీ బలోపేతం చేశారని అన్నారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిన నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో వాటిని తగ్గిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆయన మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, బాల్ రెడ్డి, బాలస్వామి, బక్కయ్య, శివరాములు, శ్రీనివాసులు, కేశవులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి

- పాలమూరులో అరాచక శక్తులను వంద మీటర్ల గోతి తీసి పాతి పెడతాం...
- మహబూబ్‌నగర్ విజయభేరి సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి





నవతెలంగాణ-మహబూబ్‌నగర్/ నారాయణపేట

ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల బతుకులు మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని జిల్లాను అభివృద్ధి చేయాలన్న ఇక్కడ ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా, వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా ఇందిరమ్మ రాజ్యం రావాలని అందుకు కాంగ్రెస్ పార్టీ గెలవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి జనసభ యాత్రలో భాగంగా ఆయన మహబూబ్ నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తాలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో ప్రజల నిర్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాకు చెందిన తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌరవంతో పెద్ద పోస్ట్ ఇచ్చిందని దాన్ని నిలబెట్టుకునేందుకు శాయ శక్తుల కృషి చేస్తున్నానని జిల్లా ప్రజలకు వివరించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో సౌకర్యాడని గతంలో ఎమ్మెల్యేగా చేసిన అనుభవం అతని కుందని ఎన్నికల్లో 25 వేల పై చిలుకు మెజార్టీతో అతన్ని పాలమూరు జిల్లా ప్రజలు గెలిపించాలని చెప్పారు. పాలమూరు గడ్డపై కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే పాలమూరును అభివృద్ధి చేసే బాధ్యత నాది అని రేవంత్ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒబేదుల్లా కొత్వాల్,వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, ఎన్.పి వెంకటేష్,మారేపల్లి సురేందర్ రెడ్డి,అమరేందర్ రాజు,రాఘవేంద్ర రాజు, ఆనంద్ కుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, బెనహర్, వివిధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తమకు ఎమ్మెల్యేగా గెలిపించాలి



ఊట్కూర్ : మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహ రి మాటా్ల డుతూ ఒకసారి నియోజవర్గ ప్రజలు తమకు ఎమ్మెల్యేగా గెలిపిం చాలని అభివృద్ధి చేసి చూపిస్తా నన్నారు ఈ కార్యక్ర మంలో మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ పీసీసీ సభ్యులు ప్రశాంత్ కుమార్ రెడ్డి కొత్తకోట సిద్ధార్థ రెడ్డి పిసిసి ఎన్నారై సెల్ కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్. మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి భూపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి రవికుమార్ ఊట్కూర్, మాగనూరు, కృష్ణ ,నర్వ, వివిధ మండలాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు

సంక్షేమంలో మనమే నంబర్ వన్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

సంక్షేమంలో మనమే నెంబర్ అనిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. నందిమల్ల గడ్డ లో ఎన్నికల ప్రచారం, మొబైల్ అసోసియేషన్ సభ్యులు, జీ గార్డెన్ లో దివ్యాంగుల, సూర్య చంద్ర పాఠశాలలో ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుందన్నారు. చత్తీస్ ఘడ్, కర్ణాటక లో 200, మధ్య ప్రదేశ్ , గుజరాత్ లో 600 ఇస్తున్నారు దివ్యాంగులకు అండగా నిలిచి 4016 ఇస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. మిగిలిన వారి కంటే మేము ఏ విషయంలో తక్కువ కాదు అని అన్ని సందర్భాల్లో దివ్యంగులు నిరూపించారన్నారు. దివ్యంగులకు చాలా మందికి వాహనాలు అందజేశామన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో మన వనరులు అన్నిటిని వాడుకుని రెండు సంవత్సరాలు కరోనా మూలంగా



పోయిన కూడా మిగిలిన 7.5 ఏండ్ల కాలంలో వ్యవసాయం, ఆర్థిక పురోగతి, మిషన్ భగీరథ, ఐటి రంగాల్లో దేశం లో మొదటి స్థానములో తెలంగాణ మొదటి స్థానం సాధించి ందన్నారు. రహదారులు, గుట్టలు, చెరువులు, కుంటలు, రిజర్వాయర్ లో సాగునీళ్లు మినహా గుంట భూమి లేకుండా పచ్చగా వ్యవసాయం సాగవు తుందన్నారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష, రీజనల్ అథారిటీ సభ్యులు నాయకుడు శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ ల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం నవంబర్ 27,2023 www.navatelangana.com

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సున్నతుల్ జమాత్ సంఘీభావం



మహబూబ్ నగర్ : మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు సంఘీభావం తెలుపుతున్నట్లు సున్నతుల్ జమాత్ మతపెద్దలు స్పష్టం చేశారు. మహబూబ్ నగర్‌ను ఊహించని విధంగా అభివృద్ధి చేసి, కుల మతాలకు అతీతంగా అందరి సంక్షేమం కోసం పాటుపడుతున్నందున మరోసారి శ్రీనివాస్ గౌడ్‌ను ఏకగ్రీవంగా గెలిపించేందుకు తామంతా కృషి చేస్తామని మతపెద్దలు మోసిన్ పాషా ఖాద్రీ, మౌలానా ఫయాజ్ ఖాద్రీ తదితరులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన మస్లిం మత పెద్దలు మదర్సే రెహమతుల్ ఉలూమ్ ఫౌండర్ మౌలానా హఫీజ్ చాంద్ పాషా, సున్నతుల్ జమాత్ మత పెద్ద మౌలానా మహమ్మద్ జావిద్ మంత్రి సమక్షంలో అధికార పార్టీలో చేరారు. గతంలో ఎప్పుడూ లేనంతగా మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేస్తున్న మంత్రిని గెలిపించే బాధ్యత తమ భుజస్కందాలపై వేసుకుంటామని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని.. సరళీకృతం చేయండి

- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్

మహబూబ్ నగర్ : శాసనసభ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాల్సిన భాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉన్నదని దాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికల శిక్షణ సమయంలో ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న కొందరు ఉపాధ్యాయులకు ఇంత వరకు ఓటు రాలేదని, ఇలాగే జరిగితే పెద్ద మొత్తంలో ఉద్యోగస్తులు ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని నివారణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహధారుడ్యం

- డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలాం బిన్ ఉమర్
- ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



మహబూబ్ నగర్ : కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యంతో పాటు మానసికంగా ఎదగవచ్చని డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ ఫౌండర్, సీనియర్ మాస్టర్ సాలాం బిన్ ఉమర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ మైదానంలో డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ మహబూబ్‌నగర్ అర్బన్ అధ్యక్షుడు, మాస్టర్ ఎస్ కే. మోసీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించేవారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరారు. డ్రాగన్ షోటోకాన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు 200 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు బ్లాక్ బెల్ట్, ఎల్లో బెల్టు 120, గ్రీన్ బెల్టు 25, ఆరెంజ్ బెల్టు 25, మెరూన్ 10, బ్రౌన్ బెల్టు 10, బ్లూ బెల్టు 10 మంది సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ సి. అమ్రేష్, కార్యదర్శి షేక్ అబ్దుల్ సలాం, కరాటే మాస్టర్లు మోసీన్, శేఖర్, ఫహీం, అర్పత్ తదితరులు పాల్గొన్నారు.

యువత మేలుకో .. వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

రాజాపూర్ : కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ యువ నాయకులు సోమవారం ప్రతి గ్రామంలోని ఏ ఊరిలో ఆ ఊరి యువ నాయకులు ఏకమై యువత మేలుకో అనే వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయతీలోని యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



రాజాపూర్ : మండలంలోని దొండపల్లి గ్రామపంచాయతీ, కోతినేపల్లి- బొడగుట్ట గ్రామ పంచాయతీ, చొక్కంపేట గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి ,యువనేత అభిమన్యు రెడ్డికి ఆయా గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి బాణసంచలు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. సర్పంచులు వారి గ్రామాలలో అభివృద్ధి జరిగిన పనులను గుర్తుచేశారు. ఈ సందర్భంగా యువనేత అభిమన్యురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ మునుముందు మన భవిష్యత్ బాగుపడాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కుటుంబంలో పరాయి వాడు వచ్చి పెత్తనం చలాయిస్తే ఊరుకుంటామా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పే మాయ మాటలు విని మోసపోవద్దన్నారు. ఉమ్మడి దొడ్లపల్లి గ్రామపంచాయతీలో ప్రతి గ్రామాలలో గల్లి గల్లికు సీసీరోడ్లు, ఐ మ్యాక్స్ లైట్లు, గుడిలు, మినీ ఫంక్షన్ హాల్, అండర్ డ్రైనేజ్ ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా ఉన్నాయని, ఇవన్నీ మీ కోసం నా సొంత ఖర్చులతో చేయడం జరిగిందని గుర్తు చేశారు. జరగబోయే ఎమ్మెల్యేల ఎలక్షన్లలో అత్యధిక మెజారిటీతో కారు గుర్తుకుఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారిని గెలిపించాలన్నారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ కొత్తగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. నేను జెడ్పీటీసీగా ఉన్నప్పుడు ఉమ్మడి దొడ్లపల్లి గ్రామపంచాయతీని 5 నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజాపూర్ నుంచి తిరుమలాపూర్ వరకు బీటీ రోడ్ శాంక్షన్ అయితే దానిని మన గ్రామస్తుల కొరకు ో కుత్నేపల్లి అంచల వరకు దాదాపు పది కిలోమీటర్ల మేరా వీటి రోడ్ వేయించడం జరిగిందన్నారు. మీరందరూ మాకు అండగా ఉండి కారు గుర్తుకు ఓటేసిఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజా రిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో దొండ్లపల్లి సర్పంచ్ రంజిత్, కునేపల్లి సర్పంచ్, సేవ్య నాయక్, జక్కంపేట సర్పంచ్ కృష్ణయ్య,ఉప సర్పంచ్లు వార్డ్ మెం బర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటాం

- జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి



బాలానగర్ : అమలారా అక్కలారా జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్‌రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ వెంటే మేముంటాం.. మీ సమస్యలు పరిష్కరిస్తాం అంటూ ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని చింతకుంట తండా. చెన్నంగుల గడ్డ తండా. బాలానగర్ గ్రామాలలో రోడ్ షో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ అమలారా .అక్కలారా. అయ్యలారా మీకు అండగా మేముంటాం ఈ ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మద్దతు తెలపండి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తూ మీ వెంటనే ఉంటానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్ల పాలనలో చేసింది ఏమి లేదని, కనీసం బాలానగర్ నుంచి పెద్దరేవెల్లి వరకు డబల్ రోడ్డు వేయలేక పోయిందని ఆయన అన్నారు గిరిజన తండాలకు బీటి రోడ్ లేక ఆర్టీసీ బస్సులు లేక , డబుల్ బెడ్ రూములు నిర్మించారు గాలికి వదిలేశారని, అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే జనంలో మార్పు వచ్చిందని ఈ మార్పు ఇదే విధంగా ఉండాలని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. నాది పక్క మండలం రంగారెడ్డి గూడా రాజాపూర్ మండలం మహబూ బ్నగర్ జిల్లా నేను స్థానికంగానే ఉంటూ మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్. మాజీ మండలాధ్యక్షుడు ఆది రమణారెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సార్ వెంకట్ రెడ్డి. గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి. భాస్కర్ నాయక్. యాదయ్య. కిషన్ నాయక్ తో పాటు పలువురు ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- వాకిటి లలిత



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఆరు గ్యారెంటీల పథకాలను వివరించారు. ప్రతి మహిళకు పింఛన్, ఇల్లు లేని వారికి ఇల్లు , రైతు రుణమాఫీ పింఛన్ల పెంపు తదితర అంశాలను తెలియజేస్తూ మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో టీపీసీసీ కలుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ,మండల అధ్యక్షులు మహేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, జిల్లా నాయకులు, అయుబ్ ఖాన్, మరియు ఎస్సీ, సెల్, బీసీ సెల్ నాయకులు, ముఖ్య నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఇచ్చిన .. సోనియమ్మ రుణం తీర్చుకోండి

- కొల్లాపూర్ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి

వీపనగండ్ల : తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గంలో తన హయాంలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కాలువలు తొవ్వించి ప్రతి సెంటు భూమికి రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో సీసీరోడ్లు, డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు ఈ గ్రామాలకు బీటీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. రైతులకు ధాన్యం నిల్వ ఉంచేందుకు ప్రతి మండల కేంద్రంలో గోదాంలో నిర్మించడం జరిగిందన్నారు. సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్‌కు లింకు కెనాల్ తన హయంలోనే మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కానీ నేటికీ కాల్వపనులు నేడు ఎమ్మెల్యే పూర్తి చేయలేకపోయారని, ఇంత అసమర్ధ పాలన కొనసాగించారన్నారు.పనిచేయని ఎమ్మెల్యే ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. కోట్లకు అమ్ముడుపోయి కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరించాలని, 30 తేదీన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెంటయ్య నాయకులు కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, బీ. వెంకటస్వామి, చుక్క కరుణాకర్, కమ్మరి స్వామి, గట్టు రాజయ్య గట్టు శంకర్, కృష్ణయ్య, దర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

సమగ్ర తెలుగు దినపత్రిక

గద్వాల,నారాయణపేట

సోమవారం | నవంబర్ 27,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌కు మద్దతు : ఎమ్మార్పీఎస్ టీఎస్

అయిజ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు.. అల్లంపూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్. అభ్యర్థి విజయుడుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ అయిజ మున్సిపాలిటీలో ఎమ్మార్పీఎస్. టీఎస్. వాబనగిరి రవి ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంపదకు దూరమైన దళితులు ఆర్థిక రాజకీయ వివక్ష ఎదుర్కొంటున్నారన్నారు. దళితులను స్వాలంబన దిశగా నడిపిం చడానికి ముందుకు వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అభివృద్ధి చేసిన తెలంగాణ ప్రదాత తమ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన కలవకుంట్ల చంద్రశేఖర్‌రావుకి ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే విషయంలో తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులను మాదిగ ఉపకులాలు అడుగడుగునా నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ అయిజ మండల అధ్యక్షులు వాబనగిరి రవి, బీఆర్ఎస్ నాయకులు ఎస్. ప్రశాంత్, పాతూరి తిమ్మప్ప . రాజు, నాగరాజు, సురేష్, ప్రవీణ్. సచిన్. అశోక్. రమేష్, ఎస్సీ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

ఊట్కూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని అమీన్ పూర్ గ్రామానికి చెందిన దాదాపు 24 మంది బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ మ్మెల్యే చిట్టెం రామ్మోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బీఆర్ఎస్ మండల నాయకులు అమీన్‌పూర్ సుధాకర్ రెడ్డి, అమీన్ పూర్ శేఖర్ రెడ్డి తెలిపారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం తామంతా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ముమ్మరంగా 'కాంగ్రెస్' ప్రచారం



ధరూర్ : గద్వాల పట్టణంలోని షెరల్లి వీధి 08,23,30వ వార్డ్‌లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప, కబీర్ దాసు అనిత నరసింహులు, సీ.వై అనిల్, మద్దిలేట్టిలతో పాటు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలోని 66 పథకాలను ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,టీడీపీ గంజిపేట్ రాములు,మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప, కబీర్ దాసు అనిత నరసింహులు,నాగేంద్ర యదవ్, యూసుఫ్,గంజిపేట్ తిమ్మన్న,తిమోతి,మాల మహానాడు శ్రీను, పటేల్ శశిరెడ్డి, శంకరన్న, షారీఫ్,కృష్ణ, రమేష్, పాల భాస్కర్,కిట్టూ,బట్టల వెంకట్రాములు,చేపల చిన్న,దేవన్న,మేకల క్రిష్ణ, డీసీఎం చిన్న,సామి,డీటీడీసీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రచారం

ధరూర్ : మండలంలోని నెట్టెంపాడులో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నడిగడ్డ ప్రాంతంలో పేదవర్గాల తరఫున పోరాటం చేస్తున్న చిత్తశుద్ధి గల బహుజన నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్‌ను ఓటేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ఎల్లప్ప, గుడిసె శివన్న, మహాలింగప్ప, లాలు ప్రసాద్, దేవన్న, రమేష్, నాగేష్, నక్క సురేష్, సాయి కుమార్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాచర్లలో ఇంటింటి ప్రచారం

గట్టు : ఇంటింటి ప్రచారంలో బాగంగా మండలం మాచర్లలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు జీ.వీరేష్ , వై.హనుమంతు కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిన కార్యకర్తలు

మరికల్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే విజయభేరి సభకు మరికల్ మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, శివకుమార్ రెడ్డి, నాయకత్వం వర్ధిల్లాలి, జై కాంగ్రెస్ అంటూ పర్ణికారెడ్డి గుర్తు చేతి గుర్తుకు ఓటేయాలంటూ నినాదాలు చేస్తూ మరికల్ మండలకేంద్రంతో పాటు మండలంలోని ఇబ్రహీం పట్నం, తీలేర్ ,వెంకటాపూర్, పెద్ద చింతకుంట, రాకొండ ,పల్లె గడ్డ, మాధ్వార్, ఎల్లి గండ్ల పసుపుల, అప్పంపల్లి, పూసల్పాడు, పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు, మరికల్ భూ సంరక్షణ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు.

ఇంటింటి ప్రచారం ..

మరికల్ : మండలంలోని తీలేరు గ్రామంలో







ఆదివారం గ్రామ సర్పంచ్ రేవతమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణికారెడ్డికి బ్యాలెట్ పేపర్లో ఒకటో నెంబరుపై ఓటేయాలని కోరారు. తీలేరు గ్రామంలో మెజార్టీ కాంగ్రెస్ పార్టీకే వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంబడి భజరప్ప ,ఎంపీటీసీ సునీత ఆంజనేయులు, హన్మిరెడ్డి తిమ్మారెడ్డి, వెంకటరెడ్డి, ప్రభాకర్, పదిమంది వార్డు సభ్యులు, మహిళలు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా

- మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి

ఊట్కూర్ : అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తానని మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లి, చిన్న పొర్ల, పెద్ద పొర్ల తదితర గ్రామాల్లో కొత్తకోట సిద్దార్థరెడ్డి తో కలిసి మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసె ంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరిని ఓటు వేసి గెలిపిస్తే నియోజక వర్గాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఉచిత కరెంటు, రైతు రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగు తుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే మహిళలకు బస్సులో రవాణా సౌకర్యం ఉచితంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మణెమ్మ, కాంగ్రెస్ యువ నాయకులుకార్తీక్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి , విగ్నేశ్వర్ రెడ్డి , ప్రశాంత్, హుస్సేన్ కథలప్పలతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం, అభివృద్ధికి కృషి చేస్తా

- అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ , ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : ఆత్మగౌరవం, విద్య, వైద్యం,అభివృద్ధికి కృషి చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని తేరు మైదానంలో గద్వాల సింహగర్జన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి,ఎస్ డీ ఎఫ్ కో – కన్వీనర్ తెలంగాణ క్రాంతి దళ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంఘం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ అభివృద్ధి కావాలంటే ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఆత్మగౌరవం, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని నడిగడ్డ ప్రజలు చిత్తశుద్ధి గల బహుజన నాయకుడికి ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపై బహుజన జెండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుం దామన్నారు. కుటుంబ పాలనలో నడిగడ్డకు అభివృద్ధి ఏమి జరగలేదని, బంగ్లా కుటుంబ పాలనను ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జరగబోయే ఎన్నికల్లో గద్వాల కోటపై బహుజన జెండాను ఎగరవేసేందుకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్. సంగం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్‌కు నడిగడ్డ ప్రజలు పూర్తి మద్దతు తెలిపి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక బహుజన నాయకుడికి అండగా నిలుస్తూ స్వచ్ఛందంగా గొంగళ్ల రంజిత్ కుమార్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలుపుతూ పోరాటంలో భాగస్వాములైన పేద వర్గాలను అభినందించారు. ఈ కార్యక్ర మంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు,ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొంగళ్ల సాహితమ్మ, జిల్లా మహిళా నాయకు రాలు రేణుక యాదవ్, జిల్లా నాయకులు రంగ స్వామి, అవనిశ్రీ, పరశురాముడు, వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి లవన్న, అలంపూర్ నియోజకవర్గం నాగేష్ యాదవ్, వీరేష్ ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు,కార్యదర్శి రా ము, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్ నజు ముల్లా, కార్యదర్శి తిమ్మప్ప,గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఉపా ధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, గద్వాల మం డల నాయకులు జమ్మిచేడు శ్రీనివాస్ యాదవ్, ఇనాతుల్లా, కే.టి.దొడ్డి మండలం సమన్వయకర్తలు విజయ్ కుమార్,అంజి,భీమన్ గౌడ్, దస్తగిరి గౌడ్, ఎల్లేష్, ఏసన్న,ఉపేంద్ర,రాముడు, జ్ఞానేశర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే .. ముస్లింమైనార్టీల అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత,
- మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్
- గద్వాల ముస్లిం, మైనారిటీ ఆత్మీయ సమ్మేళన సభ

ధరూర్ : గద్వాల్‌ల పట్టణంలోని ఇండియన్ ఫంక్షన్ హాలో ముస్లిం మైనారిటీ సోదరుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళన సభకు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ హాజరై మాట్లాడారు. ముస్లిం, మైనారిటీ మహిళలు పెద్దఎత్తున సభకు మీ బహుజన బడుగు బలహీన వర్గాల బిడ్డను ఆశీర్వదించడానికి వచ్చిన మహిళలకు, ముస్లిం మైనారిటీ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీతో పాటు రూ.500లకు సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం, రూ.2500 మహిళ కు ప్రతినెల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, గృహ జ్యోతి క్రింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు, కౌన్సిలర్ వసీమ బేగం ఇషాక్, రామలింగేశ్వర కాంళ్లే, సన్నవుల్లా, షఫీవుల్లా, మహిమూద్, ముజాహిద్, కైసర్, బషీర్, ఎక్బాల్, అబ్దుల్లా, కౌసర్ బేగ్, కిఫాయిత్, షాష తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

మంత్రి నిరంజన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వండి



నవతెలంగాణ- వనపర్తి

జిల్లా కేంద్రంతో పాటు చేయడంతో పాటు అన్ని రకాల వసతులు, విద్యాలయాలు ఏర్పాటు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి మరొకసారి అవకాశం ఇవ్వాలని మంత్రి కూతురు తేజశ్విని కోరారు. ఆదివారం ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా ఐదో వార్డు పరిధిలోని వశ్య తాండాలో ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని వశ్య తండా కు సరైన రోడ్డు మార్గం లేక చాలా ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని, అలాంటి రహదారికి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ఈనెల 30వ తేదీన కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ శాంతి రమేష్ మరియు టౌన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ లిరాజు నాయక్‌లి మరియు వార్డు అధ్యక్షుడు గోపాల్ నాయక్ వార్డు టిఆర్ఎస్ నాయకులు మన్యం నాయక్ ,గోవిందు నాయక్ రవీందర్ నాయక్ పూలు నాయక్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ ఇంటింటి ప్రచారం విజయవంతం చేశారు.

మెగా రెడ్డి గెలవాలని పూజలు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామాలయం దగ్గర పూజలు నిర్వహించి అనంతరం తుడి మేఘారెడ్డి సతీమణి మంగంపల్లి సర్పంచ్ శారద కుమారుడు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలమైన పార్టీ అని భారతదేశానికి స్వతంత్రం కొరకు పోరాడిన పార్టీ అని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే అది నెరవేర్చే వరకు నిద్రపోదామని ఈ ఎన్నికల సందర్భంగా ప్రవేశపెట్టినటువంటి హామీలను నెరవేర్చడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని రైతుల ఆత్మహత్యలు ఉండవని విద్యార్థుల జీవితాలలో సంతోషాన్ని నింపుతుందని ఆమె అన్నారు ఈ ర్యాలీ రామాలయం టెంపుల్ నుంచి టౌన్ పోలీస్ స్టేషన్ ఖమ్మం చౌరస్తా గాంధీచౌక్ పాత బజార్ హరిజనవాడ మారెమ్మకుంట యూకో బ్యాంక్ అంబేద్కర్ చౌక్ రాజీవ్ గాంధీ చౌక్ స్కాలర్స్ కాలేజ్ కేటీఆర్ నగర్ నుండి మెగా రెడ్డి ఇంటి వరకు రోడ్ షో నిర్వహించారు ఈ రోడ్ షోలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర చందర్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ అన్ని వార్డుల అధ్యక్షులు ఇందిరా కాలనీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా ఓట్లు అడిగే హక్కు నాకే ఉంది : బీరం



నవ తెలంగాణ- వీపనగండ్ల

కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఓట్లు అడిగే హక్కు నాకే ఉందని కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తూముకుంట, సంగినేనిపల్లి,వీపనగండ్ల గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తునుకుంట గ్రామంలో రైతులకు ఇబ్బందులు కలవకుండా పొలాలకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేయడం జరిగిందని, అదేవిధంగా తూముకుంట నుండి, వల్లభాపురం, గోవర్ధనగిరి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు గ్రామంలో సిసి రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు గ్రామంలో బ్యాంకు సౌకర్యం ఇక్కడ ప్రజలు రైతుల ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తన దృష్టికి జడ్పిటిసి తీసుకురావడంతో ముంబాయికి వెళ్లి ఎస్బిఐ శాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందని ఎన్నికల తర్వాత గ్రామంలో ఎస్బిఐ శాఖ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు గ్రామంలో కక్షలు గొడవలతో నిత్యం గతంలో ఉండేవారని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉండడం జరుగుతుందని గుర్తు చేశారు.నాగర్ల బండ తండ చెందిన యువకులు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పాటి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్, ఎంపీపీ కమలేశ్వరరావు, ఎంపిటిసి రాము, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాదాసి కురుమ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయకుమార్, సర్పంచులు అంజయ్య నాయక్, నాయకులు వల్లభాపురం దామోదర్ రెడ్డి, సాయిరాం, రామకృష్ణ జగన్ రెడ్డి ,వేణుమాధవ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మౌలాలి, ఎత్తం బాలస్వామి నారాయణ ఏటూరి కురుమయ్య, రజాక్, నరసింహ, మీసాల మహేష్ ఉన్నారు.

మోసపు మాటలు విని ప్రజలు మోసపోవద్దు : లక్ష్మారెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ కాంగ్రెస్ నాయకుల మోసపు మాటలకు ప్రజలు మోసపోవద్దని.. తెలంగాణ రాష్ట్రంలో బీఅర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ జడ్చర్ల అభ్యర్థి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట, జకినాలపల్లి, నర్సంపల్లి, గుండ్లకుంటపల్లి, ఇప్పపహాడ్, జగబోయినపల్లి, గుడి గాని పల్లి గ్రామాలలో నిర్వహించిన టిఆర్ఎస్ ప్రచార కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డికి మహిళలు, గ్రామస్తులు, యువకులు భారీ ఎత్తున శాలువలతో సన్మానించి, టపాసులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచులు దండోడ్కర్ అనిత నాగోజి, ఆంజనేయులు, వనజ బాలస్వామి, కవిత మణిపాల్ రెడ్డి, శివరాణి హరీష్, ఈశ్వరమ్మ, గంగాపురం గోపాల్ రెడ్డి, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, వీరారెడ్డి, రవీందర్ రెడ్డి, జంగయ్య, రమేష్, రవీందర్, కృష్ణ గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలల్లో కసిరెడ్డికి బ్రహ్మరథం

- 6 గ్యారంటీ పథకాల పట్ల ఆకర్షణ
- గెలుపు బాటలో నారాయణరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఏ గ్రామానికి వెళ్లిన అక్కడ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. కల్వకుర్తి నియోజక వర్గం లోని వెల్దండ, కల్వకుర్తి, తలకొండపల్లి, ఆమనగల్లు, మాడుగుల, కడ్తాల్ మండలాలలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం నిమిత్తం గ్రామాలకు వెళ్లిన సమయంలో కార్యకర్తలు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకు తున్నారు. ముఖ్యంగా మహిళలు బతుకమ్మ, కోలాటం పాటలతో దుమ్మురేపుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మెజార్టీ ఓట్లు సాధిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ వేసిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆయన గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతుండడంతో మిగతా పార్టీల అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అధికార పార్టీ అభ్యర్థి తోపాటు బిజెపి అభ్యర్థి ఓటమి భయంతో కసిరెడ్డి నారాయణరెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని కసిరెడ్డి నారాయణరెడ్డి విమర్శిస్తున్నారు. కసిరెడ్డి విజయం కోసం సి డబ్ల్యూ సి సభ్యులు వంశీచంద్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ టాగూర్ బాలాజీ సింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్ తోపాటు వివిధ మండలాల ఎంపీపీలు జడ్పిటిసిలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో పాటు ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలను ఓట్లు అడుగుతున్నారు. నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 ఇస్తామని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని, మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇస్తున్నారు. రైతు రుణమాఫీ ఒకేసారి రెండు లక్షలు చేస్తామని కసిరెడ్డి ఏ గ్రామంలో ప్రకటించిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కసిరెడ్డికి మద్దతుగా పార్టీ అధినేత రాహుల్ గాంధీ తో పాటు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్యం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారు రాకతో పార్టీ నాయకులు కార్యకర్తలు మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో పార్టీ ముఖ్య నాయకులందరూ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నారు.

గది ఒకటి తరగతులు మూడు

- గిరిజన ఆశ్రమ పాఠశాలలో తరగతి గదులు లేక విద్యార్థుల అవస్థలు.
- ఒకే గదిలో 3.తరగతులు నిర్వహణ
- పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ - అచ్చంపేట

లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో తరగతి గదులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒకటి రెండు1, 2, 3 తరగతులను ఒక గదిలో 4, 5, 6 తరగతులను మరొక గదిలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. ఒకటి నుంచి ఏడు తరగతులు నిర్వహిస్తున్నారు. 45 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ముగ్గురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పాలకులు అధికారులు గిరిజన విద్యా వ్యవస్థ పైన నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ కూడా లేకపోవడంతో విద్యార్థులకు భద్రత కరువైంది. ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన స్థలాన్ని గ్రామపంచాయతీ నిర్మాణం కోసం తీసు కుంటున్నారు. విద్యార్థులకు తరగతి గదులు లేక అవస్థలు పడుతుంటే ఉన్న స్థలాన్ని గ్రామపంచాయతీకి కేటాయించడం సరైంది కాదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాల స్థలంపై గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతయ్య తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని 6వ. తరగతి విద్యార్థులు మధు ,విజయ్, సిద్ధు,పవన్, ఐదో తరగతి విద్యార్థులు కార్తీక్,లోకేష్,అంజి, ప్రసాద్,ఉమాదేవి, భరత్ లు కోరుతున్నారు.



జోరందుకున్న బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కేంద్రంలో వివిధ వార్డులలో ఆదివారం నారాయణపేట నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా పతి ఎస్.రాజేందర్ రెడ్డి గెలుపు కోసం కోసం సతి స్వాతి రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. వార్డులలో స్వాతి రెడ్డికి ప్రజలు గుంపులుగా వచ్చి ఎస్ఆర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎస్ ఆర్ రెడ్డి జిల్లా కేంద్రంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రజలు స్వాగతిస్తూ ఈసారి తప్పకుండా విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ మోసం చేసే పార్టీలను నమ్మకూడదని ఎన్నికలప్పుడే కనిపించే వ్యక్తులను నమ్మరాదని, అభివృద్ధిని చూసి ఎస్ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి ఏదో రూపంలో కేసీఆర్ పథకాలు చేరుతున్నాయని అన్నారు. నాడు నారాయణపేట పట్టణంలో నీటి కొరత, విద్యుత్ కొరత ఉండేదని నేడు ఇంటింటికి పుష్కలంగా మిషన్ భగీరథ నీరు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు లభిస్తుందని ఇది ఎస్ ఆర్ రెడ్డి ఘనత అని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన కొనసాగాలంటే ఈసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలని కోరారు. బ్యాలెట్ నమూనాను ప్రజలకు చూయిస్తూ నాలుగో నంబరు పై కారు గుర్తుకు ఓటేసి ఎస్ఆర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వివిద వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో బర్రెలక్కకు పెరుగుతున్న మద్దతు







నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కొల్లాపూర్‌లో ఎన్నికల ప్రచారం ప్రధాన నాయకుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తోంది. ముఖ్యంగా కొల్లాపూర్ నియోజక వర్గ ఎన్నికలలో బీఆర్ఎస్ నుంచి బీరం హర్షవర్ధన్ రెడ్డి బరిలో నిలిచారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి జూపల్లి కష్ణారావు పోటీ చేస్తున్నారు. 30 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేగా మంత్రిగా విధులు నిర్వహించి అపూర్వ అనుభవాన్ని ఘటించిన జూపల్లికి కొల్లాపూర్‌లో గట్టిపోటీ వస్తుంది. 2018లో ఓటమి చవిచూసిన జూపల్లి ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలతో ఉన్నారు. పోయినసారి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన బీరం హర్షవర్ధన్ రెడ్డి సైతం ఎన్ని కల్లో నిల బడ్డారు. వీరిద్దరి మధ్యనే గట్టి పోటీ ఉంటుం దనుకున్న తరుణంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన బర్రెలక్క శిరీష ఇద్దరి ప్రధాన నాయకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. శిరీష వైపు రాష్ట్రీయ జాతీయ మీడియా సైతం మద్దతు ఇస్తుంది. మేధావులు యువజన సంఘాలు సైతం బర్రెలకు అండగా నిలుస్తున్నారు. ప్రముఖ సామాజిక కర్త ప్రొఫెసర్ కంచ ఐలయ్య సైతం బర్రెలక్కను సమ్మక్క సారక్కతో పోల్చారు. ఇప్పటికే ఉస్మాని యా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు యువ కులు వచ్చే ఆమె ప్రచారంలో పాల్గొంటున్నారు. ఉద్యోగాలు రావాలంటే పోరాటాలు చేయాల్సిందేనని ఆమె యువకులకు పిలుపుని స్తున్నారు. ఆమె తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగానికి దూరంగా ఉన్న 40 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందు కదులుతున్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాలో సైతం ఆమె కథనాలు వస్తున్నాయి. రాజకీయాలకతీతంగా ఆమెకు మద్దతు లభిస్తుంది. ఎన్నికల్లో గెలవక పోయినా యువత తరపున మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా శిరీష ప్రచారం చేయడం ప్రభు త్వానికి కనువిప్పు చేయడం చూస్తుంటే పార్టీల కతీతంగా అపూర్వ సంఘీభావం లభిస్తోంది.

భయానక వాతావరణ సృష్టిస్తున్న నాయకులు

బర్రెలక్క శిరీష పోరాటం ఒక కొల్లాపూర్ కే కాదు. యావత్ తెలంగాణ ప్రాంతానికి చెందిన విషయం. అందుకే నాయకుల కాళ్ళ కింద భూమి కదులుతోంది. శిరీష సోషల్ మీడియాలో ఉద్యోగం లేక బర్రెలు కాస్తున్నాను అన్నందుకే ఆమెపై స్టేషన్లో కేసు పెట్టి కోర్టు గుమ్మం ఎక్కించారు. ఇప్పుడు నామినేషన్ వేసినందుకు హింసలకు తెర తీశారు. ప్రచారం చేస్తుండగా సొంత తమ్మునిపై దాడికి బరితెగించారు. అయినా బర్రెలక్క నిరుద్యోగుల తరపున తాను చేస్తున్న ఉద్యమాన్ని ఏమాత్రం సడలించడం లేదు. మును ముందు పాలక వర్గాలకు తగిన గుణపాఠం చెప్పే విధంగా శిరీష చేసే అవకాశాలు ఉన్నా యని పలువురు చర్చించుకుంటున్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు



నవతెలంగాణ- వనపర్తి

జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో 19వ వార్డు కు చెందిన నాయకుడు మురళి సాగర్ ఆధ్వర్యంలో గోనగండ్ల రవి కుమార్ నాయుడు తో పాటు 30 మంది బిజెపి నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

తండ్రికి మద్దతుగా కూతుళ్ళ ప్రచారం



నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఆయన కూతుళ్లు ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్త తండాలో ఆదివారం ఇంటింటికి వెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి గులాబీ జెండాకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వెల్జాల సర్పంచ్ సంగీత, జ్యోతి, వాణి, మేనకోడలు మంజుల, మనవరాలు మమత తదితరులు తండాలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యేగా ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్ కు అవకాశం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, మరోసారి ఆయనకు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే జైపాల్ యాదవ్ కు శ్రీరామరక్షగా మారనున్నాయని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

పూటకో పార్టీలోకీ...

- కండువాలు మారుస్తూ జోకర్లుగా మారుతున్న సెకండ్ క్యాడర్
- నమ్మిన వారి విశ్వాసానికి తూట్లు





తిమ్మాజిపేట : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో రాజకీయాలు గతి తప్పాయి. ఓటమి భయం పుట్టుకుందో.. గెలుపు ధీమా తలకెక్కిందో తెలియదు కానీ రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు హుందా రాజకీయాలు వదిలి కండువా రాజకీయాలకు తెరతీశారు. ప్రజలతోపాటు ప్రతిపక్ష నాయకులు సైతం తమ వెంటే ఉన్నారని చూపించుకునే అత్యుత్సాహం కొద్ది ప్రతిపక్షంలో ఉంటూ కాస్తో కూస్తో పేరున్న సెకండ్ క్యాడర్ లీడర్లకు కండువాలు వేయడం లేటెస్ట్ ట్రెండుగా పెట్టుకున్నట్టు అనిపిస్తుంది.కండువా వేయడమే ఆలస్యం ఫోటోను సోషల్ మీడియాలో గిరికీలు తిప్పుతున్నారు. అది గమనించిన అవతలి పార్టీవారు కండువా వేసుకున్న నాయకుణ్ణి కలిసి నయానో.. భయానో ఒప్పించి అతని భుజంపై వేసుకున్న కండువా మార్చేసి సొంతగూటికి అంటూ అదే సోషల్ మీడియాలో పెడుతున్నారు. దీంతో అభ్యర్థుల బలవంతం మేరకు కండువాలు మారుస్తున్న సెకండ్ క్యాడర్ నాయకులు ప్రజల దృష్టిలో జోకర్లుగా మారుతున్నారు.

బహుజన వాదం ద్వారానే మానవజాతికి విముక్తి

- అవినీతి అక్రమాలే వీరి రాజకీయ ఏజెండాలు
- ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల నియోజకవర్గ అభ్యర్థి జి.రంజిత్ కుమార్

బహుజన సమాజం ద్వారానే ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు సమన్యాయం లభిస్తోంది. పెత్తందారి వర్గాలు పేదల జీవితాలపై స్వారీ చేస్తున్నాయి. పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తామని నమ్మబలికిన పాలకులు సొంత ఆస్తులను పెంచడానికి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇచ్చిన హామీలను మరిచిన పాలకులపై భూకబ్జా మట్టి మాఫియాలపై ఉక్కు పాదం మోపడానికి బహుజన నినాదంతో ముందుకు వస్తున్న నన్ను గద్వాల నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని కోరుతున్నాను.గద్వాల శాసనసభ ఎన్నికల సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నవ : శాసనసభ ఎన్నికల్లో మీ పార్టీ ప్రధాన ఎజెండా ఏది ?

రంజిత్ : నేను ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు మీద పోటీ చేస్తున్నాను. పాలకుల వైఫల్యాలే నేను ప్రధాన ఎజెండగా తీసుకొని పనిచేస్తాను. ఎక్కడ అభివృద్ధి జరగలేదొ ఎక్కడ వివక్ష ఉందో ఎక్కడ అక్రమాలకు పాల్పడుతున్నారో అక్కడ నేను ప్రత్యక్షమవుతాను. రాజకీయాలలో వ్యాపారాలలో పారిశ్రామిక రంగాలలో ఏమైనా అక్రమాలు జరిగితే నేను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడను. బాధితుల పక్షాన పోరాటానికి నేను సిద్ధంగా ఉన్నాను. ముఖ్యంగా ఇక్కడ మట్టి మైనింగ్ సీడ్ పత్తి రంగాలలో అక్రమాలు జరుగుతున్నాయి. అక్రమాలను అరికట్టడానికి మీరు ఒక ఓటు ద్వారా నాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

నవ : తెలంగాణలోనే గద్వాల రాజకీయాలు విభిన్నంగా ఉన్నాయని కొందరు చెబుతున్నారు కదా

రంజిత్ : అవును రెండు బంగ్లాల మధ్య జరుగుతున్న రాజకీయాలలో సామాన్యులు సమిధులు అవుతున్నారు. ఇప్పటివరకు రెండు బంగ్లాల మధ్యనే రాజకీయాలు నడుస్తుండేవి. వారు చెప్పిందే వేదవాక్కు. ఎదురు మాట్లాడితే అంతే సంగతులు. దాడులు కేసులు పరిపాటిగా జరుగుతాయి. అత్త మామ అల్లుళ్ళ మధ్య జరుగుతున్న రాజకీయాల పట్ల ఈ ప్రాంత ప్రజలు భయం భయంగా ఉన్నారు. వీరిద్దరి మధ్య దశాబ్దాల పాటు ఈ ప్రాంత ప్రజలు నలిగిపోయారు. ముఖ్యంగా గద్వాల ను ఏలుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఎటువంటి అభివృద్ధి చేయలేదు.ఈ నియోజకవర్గ ప్రజల వెనుకబాటు తనమే కాక వివక్షను చూడలేకనే విద్యార్థి దశ నుండే రాజకీయాలను శాసించాలని అనుకున్నా.

నవ : బహుజన వాదంపై ఆసక్తికి గల కారణాలు?

రంజిత్ : నేను పదవ తరగతి నుండే ప్రశ్నించడం అలవాటు చేసుకున్నాను. నూటికి 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీల మైనార్టీలకు రాజ్యాధికారం రావాలన్న కాంక్షతో రాజకీయాలలో తలపడుతున్నాను. బహుజనవాదానికి ప్రముఖ మేధావి ముచ్చర్ల సత్యనారాయణ నాకు ఆదర్శం. ఉస్మానియా యూనివర్సిటీలో ఉండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక రకాల ఆందోళనలు చేశాం. విద్యార్థుల ప్రాణాలు పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణలో విద్యార్థులు యువజన మహిళలు నిర్వీర్యంలో ఉన్నారు. తెలంగాణలో మనము నినదించి నట్లుగా ఏ ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందలేదు. పెత్తందారీ కులాల దగ్గర నేటికీ సామాన్య ప్రజలు నేలపై కూర్చోవాల్సిన దుస్థితి ఉంది. ఈ అంతరాలను తగ్గించడానికి నేను బహుజనవాదంతో ముందుకెళుతున్నాను. అందులో భాగంగానే నీల్‌లాల్ ఎజెండాతో ముందుకు వచ్చిన బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నేను గద్వాల ఎమ్మెల్యేగా 2018 లో పోటీ చేశాను.

నవ:బహుజన వాదం ప్రజా చైతన్యం కోసం మీరు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించారు ?

రంజిత్ : బహుజన వాదం ను ప్రజల్లోకి తీసుకోవడానికి గత దశాబ్ద కాలంగా కృషి చేస్తున్నాను. ఓటు చైతన్య కార్యక్రమాన్ని 110 గ్రామాలలో నిర్వహించాను. 70 గ్రామాల్లో పల్లెనిద్ర 4 00 కిలోమీటర్ల ఆత్మగౌరవ పాదయాత్రను నిర్వహించాను.

నవ: బీసీలుగా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు పోటీ పడడంతో ఓట్లు చీలుతాయి కదా ?

రంజిత్ : ఇప్పుడు ఎమ్మెల్యేగా బరిలో ఉన్న ఆమె రాజకీయ వనమాలు తెలియక ముందే నేను తెలంగాణ ఉద్యమం కోసమే కాక బహుజనవాదంతో ప్రజల ముందు ఉన్నాను. ముఖ్యంగా మొదటి నుంచి ఎన్నికల లో నిలబడుతూ ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్న నాకు ఆమె పోటీగా వచ్చారు తప్ప ఆమెకు నేను పోటీ కాదు. మొన్నటి వరకు బంగ్లా రాజకీయాల తో మమేకమై ఉండి వచ్చిన వారిని ప్రజలు విశ్వసించరు. గతంలో ఇక్కడి నుండి నేను ఎమ్మెల్యేగా పోటీ చేశాను. ఇప్పుడు బరిలో నిలిచాను. ఆమెకు ఇష్టం ఉంటే ఆమె సొంత నియోజకవర్గమైన అలంపూర్ పోటీ చేయవచ్చు కదా. ఇక్కడే ఎందుకు వచ్చారు. ఇక్కడ పోటీ చేయడంపై బంగ్లా రాజకీయాలతో ఒప్పందం కుదుర్చుకున్నారు అన్న అనుమానం వస్తుంది. ఇక అల్లుడు కృష్ణమోహన్ రెడ్డితో చేసుకున్న ఒప్పందం మేరకే అత్త డీకే అరుణ గద్వాల బరిలో లేకుండా విరమించుకున్నారు

నవ: బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాను అంటున్నాడు కదా ..

రంజిత్: అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే చూపమనండి. విద్య వైద్య రంగాలలో మౌలిక వసతులు లోపభూయిష్టంగా ఉన్నాయి. ఏ చిన్న రోగం వచ్చిన హైదరాబాద్ గాని కర్నూల్ గాని వెళ్లాల్సి వస్తోంది. విత్తన పత్తి ఆర్గనైజర్లతో కుమ్మక్కై లాభార్జన తప్ప ప్రజా సమస్యల కోసం ఏనాడు పనిచేయలేదు.

నవ : మీ విద్యాభ్యాసం ఎక్కడ కొనసాగింది ?

రంజిత్ : నా విద్యాభ్యాసం 10 ఇంటర్ డిగ్రీ మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లో గద్వాల్ లోనే చదివాను. ఎంబీఏ హైదరాబాదులో ఎం కామ్ యూనివర్సిటీలో ఎల్ఎల్బీ హైదరాబాద్లో పూర్తి చేశాను.సామాజిక అసమానతలు వివక్ష తదితర అనేక అంశాలు నన్ను ఉద్యోగం వెళ్లకుండా చేశాయి.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సూచన ఏమిటి ?

రంజిత్: ఈ ప్రాంతంలో పెత్తందారి వర్గాలు అణిచివేయబడ్డ వ్యక్తుల కోసం ఏనాడూ పనిచేయవు. అందుకే ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల నుండి వచ్చిన వ్యక్తులే బలహీన వర్గాల బాగోగులు చూస్తారు. దశాబ్దాల కాలం పాటు ఈ ప్రాంతాన్ని ఏలిన వారిని ఒకసారి పరిశీలించండి. గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుకుంటున్నాను.

గుడిసెల్లో జీవనం గడుపుతున్న దళితులు..

నవతెలంగాణ -అచ్చంపేట

మండల పరిధిలోని లక్ష్మ పూర్ గ్రామంలో దళితులు కవర్ల గుడిసెలో నివాసం ఉంటున్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు నిర్మాణం చేసి, ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేదలను సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల విజయ్ ఆరోపించారు. ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపు కోసం ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ తాలుకా ఇంచార్జీ చింత ల రాజ్ గోపాల్, చింత రవి, చంద పూర్ నిరంజన్, ప్రేమ్



కుమార్ స్థానిక నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి నాంది

నవతెలంగాణ -వంగూరు

టిఆర్ఎస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ డిండి చింతపల్లి తిరుమలగిరి గ్రామాలలో ముమ్మరంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రచారాన్ని నిర్వహించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైట్రిక్ సాధించుటకు మీరందరూ కృషి చేయాలని అన్నారు . దండుబాట సిసి రోడ్లు కళ్యాణ లక్ష్మి రైతు బంధు దళిత బంధు రైతులు పండించిన వడ్లు కొనడం ఇంటికి నల్ల రైత్ భీమా ప్రతి గ్రామంలో సిసి రోడ్లు లక్షల కోట్లతో అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించిన నని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రౌడీ ఇజం తో పాటు హాస్పిటల్ పేరిట పేద ప్రజల కడుపుకోతలు కోసి వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పరిచిన ఘనత నదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి సర్పంచ్ బత్తిని సరిత రవీందర్ రెడ్డి లావణ్య ఎల్లా గౌడ్ శ్రీనివాసరెడ్డి ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, పిఎసిఎస్ ఛైర్మెన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్ మాజి మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, శ్రీపతిరావు సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు అంకూరి అంజి, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, ప్రవీణ్ రెడ్డి వెంకటేశ్వరరావు కంపల్లి దేవా మల్లేష్ కడరి రవి బాలస్వామి లక్ష్మణ్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్కరూ అభివృద్ధిని గుర్తించి బిఆర్ఎస్ కే పట్టం కట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అక్రమ నల్ల బెల్లం, పట్టిక పట్టివేత

నవతెలంగాణ అచ్చంపేట

ప్రభుత్వం నిషేధించిన నాకు సారకు ఉపయోగించే నల్ల బెల్లం మత్తు పదార్థం పట్టిక అక్రమంగా తరలిస్తుండగా సిద్దాపూర్ పోలీసులు పట్టుకున్నారు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపిన వరాల ప్రకారం. ఆదివారం ఉదయం తెల్లవారుజామున 02-00 గంటలకు దేవరకొండ నుండి అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా అశోక్ లేలాండ్ 7630 గల వాహనంలో తరలిస్తున్న నల్లబెల్లం 1470. కిలోలు, పట్టిక 45 కిలోలు స్వాధీనం చేసు కున్నారు. నిషేధిత నల్ల బెల్లం, పటికను తరలిస్తున్న నల్గొండ జిల్లా, కొండ మల్లేపల్లి మండలం, అడిసర్లపల్లి గ్రామానికి చెందిన సంపంగి రాములు పై కేసు నమోదు చేసినట్లు సిద్దాపూర్ ఎస్ఐ తెలిపారు.

తిమ్మాజిపేటలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

తిమ్మాజిపేట - తిమ్మాజిపేట

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మండల కేంద్రం తిమ్మాజీపేటలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ పద్మావతి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తమ్ముడి సతీమణి మధుమతి ఎమ్మెల్యే చెల్లెలు ఇందిరా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, మాజీ ఎంపీపీ జయలక్ష్మి మార్కెట్ డైరెక్టర్ కవిత స్థానిక మహిళలతో కలిసి గ్రామంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా బ్యాలెట్ పేపర్ తీసుకొని కారు గుర్తుపై ఓటు వేయాలని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథం పాటలతో మహిళలు నృత్యాలు చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమం లో సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ కొత్త వెంకటేష్ కాళ్ల రాజు జగన్ రాజు ప్రశాంత్ శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 3530 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

నవతెలంగాణ కంద నూలు

80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు,వికలాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో భాగంగా ఆదివారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 14 మంది వృద్ధులు,19 మంది వికలాంగులు, అత్యవసర సేవల కు చెందిన 12 మంది,అచ్చంపేట లో 71 మంది వృద్ధులు, 51 మంది వికలాంగులు, అత్యవసర సేవలకు చెందిన 18 కొల్లాపూర్ లో 26 మంది వృద్ధులు,36 మంది వికలాంగులు అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 300 మంది హెూమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం వరకు మొత్తం 247 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగంలో భాగంగా ఆదివారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 836 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 1162 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కున్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో 560 మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలోని ఇతర జిల్లా నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 725 మంది ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెూం ఓటింగ్ ప్రక్రియ నేటితో ముగిసిందని, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈనెల 28వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందని, కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు..

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి : నవంబర్ 30 నాడు జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు మైక్రో అబ్జర్వర్లలను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శనివారం ఐ.డి.ఒ.సిలోని కలెక్టర్ చాంబర్లో ఆన్లైన్ వెబ్ ద్వారా ర్యాండమైజేశన్ను పూర్తి చేశారు. దీనితో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 79 పోలింగ్ లొకేషన్లలో , 20 శాతం అదనపు అబ్జర్వర్లతో కలుపుకొని 95 మంది మైక్రో అబ్జర్వర్ల ఎంపిక అయిన సిబ్బందికి త్వరలోనే మరోవిడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు ఈ.డి.యం. విజయ్, కలెక్టరేట్ ఎ. ఒ భానుప్రకాష్ ర్యాండమైజేషన్ సందర్భంగా ఉన్నారు.

108 లో సాధారణ ప్రసవాలు

నవతెలంగాణ- తెలకపల్లి

108 అత్యవసర వాహనంలో సిబ్బంది సహకారంతో మహిళలు సాధారణ ప్రసవాలు జరిగి పండంటి బిడ్డలకు జన్మనిచ్చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది 108 సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్, పైలట్ రాము లు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బొపెల్లి గ్రామానికి చెందిన బండపల్లి సాలమ్మ కు ఆదివారం పురిటి నొప్పులు రావడంతో తెల్కపల్లి 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్ పైలెట్ రాము వెళ్లి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా



మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్ లోనార్మల్ డెలివరీ చేసినట్లు తెలిపారు పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింద అని డెలివరీ తర్వాత ప్రథమ చికిత్స చేసి నాగర్ కర్నూల్ జిల్లా హాస్పిటల్ కు తీసుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన బొంప కృష్ణవేణి కి పురిటి నొప్పులు రావడంతో సమాచారం అందుకున్న108 సిబ్బంది ఈ ఏంటి శ్రీకాంత్ పైలెట్ రాము లు అక్కడికి చేరుకుని నాగర్ కర్నూలు జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో సాధారణ డెలివరీ చేసినట్లు వారు తెలిపారు పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు తల్లులు బిడ్డలు క్షేమంగా ఉన్నారని వెంటనే వారిని ప్రథమ చికిత్స నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా సంబంధిత కుటుంబ సభ్యులు108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ -కోడేరు

కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని కోడేరు మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని వారు మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్రావు, మేస్త్రి కురుమయ్య, ప్రవీణ్ రావు, సురేందర్ రెడ్డి, రామకృష్ణ, ఆదిరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

67వ ఈజిఎఫ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- వెల్దండ

నాగర్ కర్నూల్ లో ఆదివారం నిర్వహించిన 67వ ఎస్జిఎఫ్ టైక్వాండో 14 కరాటే పోటీల్లో, కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వెల్దండ మోడల్ స్కూల్ ఎంపిక య్యారు. ఎంపికైన విద్యార్థులలో అజయ్ కుమార్, కిషోర్,అమ్ములు,కీర్తన, లతీక , కబడ్డీలో శ్రావణి ఉన్నారు. వీరిణి కళాశాల ప్రిన్సిపాల్ పుష్పలత , పిఈటి రవీందర్, కరాటే మాస్టర్ చందు, ఉపాధ్యాయ బృందం అభినందించారు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి గెలుపుతోనే కల్వకుర్తికి సాగునీరు..

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుతోనే కల్వకుర్తి నియోజకవర్గనికి సాగునీరు అందుతుందని కొట్ర గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు రవీందర్ రావు , శ్రీనివాస్ యాదవ్ , అల్లాజీ , సద్దాం , ఆంజనేయులు యాదవ్ ,అల్లాజి గౌడ్ , మహమూద్ అలీ , మహేష్ యాదవ్ , మల్లేష్ , రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

బిజినేపల్లి : మండలంలోని వెలుగొండ గ్రామంలో చిన్ననాటి బాల్య స్నేహితుడు బాలాజీ వెలుగొండ సోమవారం హఠాత్తుగా మరణించారు. 1990-1991 ఎస్ఎస్సి బ్యాచ్ చెందిన బాలాజీ హఠాత్ మరణానికి. తోటు విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేత ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తోటి విద్యార్థులు ఆ కుటుం బానికి ఆసరాగా ఉండాలని ఎస్ఎస్సి బ్యాచ్ బాల్య స్నేహితులందరం కలిసి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు. కార్యక్రమంలో చంద్రకళ. మాధవరెడ్డి. నిరంజన్ ఏపిఎం. శ్రీధర్ రెడ్డి. శేఖర్ రెడ్డి. రఘు మా రెడ్డి యాదయ్య.ఆ కుటుంబానికి మనో ధైర్యం చెబుతూ మీక్కు మేమ ఎల్లవేళలా తోడుగ్గా ఉంటామని తెలియజేశారు

హర్షవర్ధన్ రెడ్డిగారి వెంటే మేము ఉంటాం

నవతెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్ తాలూకా గౌడ్ సంఘం అధ్యక్షులు సింగోటం గ్రామనికి చెందిన ఆదిరాల యాదన్న గౌడ్ నివాసంలో ఈరోజు యాదన్న గౌడ్ వారితో పాటు బొల్లారం బాల గౌడ్,మాచుపల్లి వడ్డే సత్యం, ఆదిరాల సుదర్శన్ గౌడ్, అంకిరావుపల్లి సత్యనారాయణ గౌడ్, మేస్త్రి గోపాల్,సంగినేనిపల్లి రాంబాబు నాయుడు,లగుసాని రవీందర్ గౌడ్, లగుసాని రామ్మోహన్ గౌడ్, బాలకుట్టి వారి అనుచరులు వివిధ గ్రామా లకు చెందిన నాయకులు నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.సింగోటం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం 15 కోట్ల రూపాయలు మంజూరు చేసి అనునిత్యం కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న హర్షవర్ధన్ రెడ్డిగారి వెంటే మేము ఉంటామని వాళ్ళు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు నాయకులు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపుకు కదిలిన గులాబీ దండు

కొల్లాపూర్ తాలూకా జడ్పోల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తు అభ్యర్థి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి ప్రచారం లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి 24 గంటల కరెంటు రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ గురించి అనేక సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు ముదిరాజ్ కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎమ్మేల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఇంటికి ఎవరు వెళ్ళిన ఆదరించి, పల కరించే మంచి మనసున మనిషి అని, అలాంటి మనిషిని మరోసారి గెలిపించుకోవాలని ప్రజలకు వివరిస్తూ సానుకూలంగా స్పందించి మద్దతు ఇచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | నవంబర్ 27, 2023 | www.navatelangana.com

రెండో మైక్రో అబ్జర్వర్ల రాండమైజేషన్ విజయవంతం

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



వనపర్తి : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు మైక్రో అబ్జర్వర్లను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ శనివారం ఐ.డీ.ఓసీలోని కలెక్టర్ చాంబర్లో ఆన్లైన్ వెబ్ ద్వారా ర్యాండమైజేశన్ను పూర్తి చేశారు. దీంతో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 79 పోలింగ్ లొకేషన్లలో, 20 శాతం అదనపు అబ్జర్వర్లతో కలుపుకొని 95 మంది మైక్రో అబ్జర్వర్ల ఎంపికైన సిబ్బందికి త్వరలోనే మరోవిడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు ఈ.డీ.ఎం. విజయ్, కలెక్టరేట్ ఎ.ఓ భానుప్రకాష్ ర్యాండమైజేషన్ సందర్భంగా ఉన్నారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదివారం వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. జూరాల, గుంటిపల్లి , మేడ పల్లి, మోట్లపల్లి ,దేవరపల్లి ,తిప్పడం పల్లి, రేచింతల, వీర రాఘవపురం, తూంపల్లి, ఆరేపల్లి గ్రామాలలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు పుట్టినప్పటి నుంచి చనిపోయేదాకా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి గడప గడపకు పథకాలను అందించిందని, రాబోయే రోజుల్లో కేసీఆర్ భరోసా పథకంతో ప్రతి ఒక్కరికి బీమా పథకం తీసుకొస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ రైతుబంధు పెంపు, పింఛన్ల పెంపు తదితర విషయాలతో పాటు స్థానిక గ్రామాల సమస్యలకు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరంజని, వైస్ ఎంపీపీ కోటేశ్వర్ , మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు జానకి రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ రేచింతల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, రేచింతలలో మాజీ సర్పంచ్ మురళీధర్ రావు కుమారుడు లక్ష్మణరావు, ఎంపీటీసీ అలివేలు బిసన్న, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు ,ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సీ జీడీ అర్హత పరీక్ష



వనపర్తి : పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ , రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఎస్ఎస్సీ సీడీ, ఆర్ పీ ఎఫ్ ఉద్యోగాల కోసం నిర్వహించిన ఫ్రీ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఎలిజిబులిటీ టెస్ట్ 1 .0 కీ ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా 400 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సమన్వయకర్త జి కౌసల్య , రాహుల్ చంద్ర, పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి షణ్ముఖి, యశోద పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌ సల్య మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో మెలకువలతో పాటు అర్హత పరీక్షకు కావలసిన కోచింగ్, ఉచిత భోజన వసతిని ఎంపికైన విద్యార్థులకు కల్పిస్తామని తెలిపారు. అంతేకాకుండా గతంలో నిర్వహించిన ఎస్సై , కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో 60 మంది ఎస్సైలు గాను దాదాపుగా 300 మంది విద్యార్థులను కానిస్టేబుల్ గా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జానపద కళాకారుడు శివలింగం, ఉపర్పి తిరుమలేష్ , విజయ భాను , శ్రీనివాస్ ,వెంకటేష్, మల్లేష్,ప్రవీణ్ గారు బాలసుబ్రహ్మణ్యం, భాస్కర్ రేడియంట్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

నేడు వనపర్తికి పొంగులేటి రాక

వనపర్తి రూరల్ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణకు పొంగులేటి రానున్నారని, ఈ సభకు ప్రియాంక గాంధీ కూడా వచ్చే షెడ్యూల్ ఉన్నది కానీ అనివార్య కారణాలవల్ల ఈ ప్రోగ్రాం వాయిదా పడింది. ఆమె మరి కొన్ని నియోజకవర్గాల్లో ప్రచారానికి వెళ్తున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. మొన్న జరిగిన రేవంత్ రెడ్డి సభ ద్వారా కాంగ్రెస్ శ్రేణులు మరింత ఉత్సాహాన్ని తెచ్చిందని, నేడు జరగబోయే సభ కూడా అదే తరహాలో జరుగుతుందని తెలిపారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



వనపర్తి : మతోన్మాద బీజేపీని వనపర్తి నియోజకవర్గంలో , రాష్ట్రంలో ప్రజలు ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) పార్టీ వనపర్తి నియోజకవర్గం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏం. రాజు అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. బీజేపీని ఓడించాలని, వనపర్తి నియోజకవర్గంలో బీజేపీకి వేసే ఓట్లు తగ్గించాలని, ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ కార్పొరేంటు అనుకూల, మతోన్మాద విచ్ఛిన్నకర శక్తి బీజేపీ అని, పాసిస్ట్ పార్టీ అని అన్నారు .బీజేపీ పెరగడం అంటే దేశ విచ్ఛిన్నానికే కారణమవుతుందని విమర్శించారు. మైనార్టీల పైన దాడులు పెరుగుతాయని, మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తారని అలాంటి పార్టీకి వర్గీకరణ పేరుతో ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ మతోన్మాద మా ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్న అంతరాంతాన్ని కొనసాగించాలని కోరుకుంటున్న బీజేపీకి రిజర్వేషన్లు ఉండొద్దని కోరుకుంటున్న బీజేపీకి ఓట్లు వేయాలని చెప్పడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. దేశ సంపదను కారు చౌకగా గుజరాత్ ధనవంతులైన ఆదాని, అంబానీలకు అప్పనంగా అప్పజెప్తున్నారని నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నీంటివి ఆరు లక్షల కోట్లకు తెగ నమ్మేందుకు మోడీ సిద్ధమ య్యారని విమర్శించారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో 20 ఎమ్మెల్యే స్థానాలు గెలిచిన బీజేపీదే అధికారమని ప్రధానమంత్రి మోడీ,రక్షణ శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారన్నారు. అంటే మిగతా 40 మందిని ఎమ్మెల్యేలను కొని ఇతర రాష్ట్రాల్లో ఏ పద్ధతుల్లో ప్రభు త్వాలను ఏర్పాటు చేశామో ఆ పద్ధతి లో ఏర్పాటు చేస్తా మని ధీమా వ్యక్తం చేయటం అనేది ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు పెబ్బేరు మాజీ ఎంపీటీసీ జి బాలయ్య, సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కార్యదర్శి డీ. కురుమయ్య, పట్టణ కమిటీ సభ్యులు పరమేశ్వర ఆచారి, జి మదన్, ఉమా, నాయకులు నంది మల్ల రాములు, కాజా, భాస్కర్ , గట్టయ్య, బిసన్న ,జి. బాలస్వామి, వాకిటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్తోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ



వీపనగండ్ల : బీఆర్ ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వీపనగండ్ల ఎంపీపీ కమలేశ్వరరావు, బీఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు వల్లభాపురం దామోదర్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ మండలంలోని వల్లభాపురం తండాలో ఎంపీపీ కమలేశ్వరావు తో పాటు పార్టీ సీనియర్ నాయకులు వల్లవాపురం దామోదర్ రెడ్డి, కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలం చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించాలని ఉద్దేశంతో సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్కు లింకు కెనాల్ మం జూరు చేయడం జరిగిందన్నారు కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కాల్వపనులు ఆలస్యం జరిగిందన్నారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే చొరవ తీసుకొని తిరిగి పనులు పూర్తి చేసి ఏకంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు గ్రామాల అభివృద్ధి, మరింత జరగాలంటే కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీపనగండ్ల , బొల్లారం, కల్వరాలలో పుల్గర్ చర్ల గ్రామాలలో కార్య కర్తలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య నాయక్, రమేష్ ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కనిపించినోళ్లకు కండువాలు కప్పుతున్న కాంగ్రెసోళ్లు : జెడ్పీటీసీ



మదనాపురం : బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎక్కడ కనిపిస్తే అక్కడ కాంగ్రెస్ వారు కక్కుర్తి పడి కండువాలు కప్పడం చిల్లర రాజకీయ వాదానికి నిదర్శనం అని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మదనాపురం మండల కేంద్రం లోని బీఆర్ఎస్ కార్యాల యంలో రామన్ పాడ్ గ్రామా నికి చెందిన ముస్లిం మైనార్టీ నేత ఖాజామైనోద్దీన్ పార్టీలో చేరారు. గత పదేండ్లుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆత్మీయతను పొందినవారని, కక్కుర్తి కాంగ్రెస్ నాయకుల మాటలతో ఆ పార్టీలో చేరిన ందుకు ఎంతో బాధప డుతున్నానని ఖాజామైనోద్దీన్ అభిప్రాయ పడ్డారు. ఆలను గెలిపించుకునే దిశలో అందరితో మమేకమై ముందుకు సాగుతానని వెల్లడించారు. అనంతరం జెడ్పీటీసీ పలు వివరాలను చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఎంత చిల్లరతనం చేసినా గెలిచేది ఆలనే అని, వచ్చేది బీఆర్ఎస్ ప్రభు త్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కురుమూర్తి, ఎంపీటీసీ శరత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు వంగూర్ బాలమనెమ్మ, జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ సత్యనా రాయణ గౌడ్, ఉపసర్పంచుల సంఘం మండల అధ్యక్షులు మనివర్ధన్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ శంకర్ యాదవ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా .. ఓటుహక్కు వినియోగించుకున్న పోలీసులు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రభుత్వం కల్పించిన టువంటి పోస్టల్ బ్యాలెట్ను ఆదివారం వనపర్తి జిల్లా పోలీసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ఎస్. బీ . సీఐ రాగి మధుసూదన్ ఎలక్షన్ సెల్ ఎస్సై రామ రాజు వనపర్తి రూరల్ ఎస్సై నాగన్న సిబ్బంది హర్షవర్ధన్ రెడ్డి రాజు లు ఓటు వేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

మదనాపురం : మదనాపురం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల రైతు బందు అధ్య క్షులు నర్సింగ పురం బక్షి హను మాన్ రావ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నట్లు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జగదీష్ వెల్లడించారు.మండలంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి, నాయకులకు అండగా ఉన్నా దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వైఖరి ఇరువురి పట్ల చోద్యం చూపడం ఎందరినో నిస్సహాయ స్థితిలోకి నెట్టినట్లు ఉందని హనుమాన్‌రావ్ సూచించారు. అలాంటి వారి మధ్యలో ఇమడలేకనే మారానని పేర్కొన్నారు.

రేపు జిల్లా స్థాయి సీనియర్ మహిళ కబడ్డీ జట్టు ఎంపిక

వనపర్తి రూరల్ : రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళ కబడ్డీ టోర్నీలో పాల్గొనే వనపర్తి జిల్లా జట్టును ఈ నెల 28న స్థానిక బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం తొమ్మిది గంటలకు ఎంపిక చేయనున్నట్లు కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం కురుమయ్య తెలిపారు. మహిళ క్రీడాకారులు 75 కేజీల లోపు బరువు ఉండాలని హాజరయ్యేవారు ఆధార్ కార్డు పాస్పోర్టు సైజ్ ఫోటోలతో ఎంపికకు హాజరుకావాలని పేరొన్నారు. రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ టోర్నీ డిసెంబర్4 నుంచి 6 వరకు నిజా మాబాద్ జిల్లాలోని భూసాపూర్ నందు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.వివరాలకు ఫోన్ నెంబర్ 93948 73742, 8500165900కు సంప్రదించాలని కోరారు

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఆదివారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో పో లీస్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిట ర్నింగ్ అధికారి అపుర్వ చౌహాన్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 162 పోలీస్ సిబ్బందిలో 74 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినుయోగించుకున్నారని, ఆలంపూర్ నియోజకవర్గానికి మొత్తం 272 పోలీస్ సిబ్బందిలో 80 పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారని తెలి పారు. మహబూబ్‌నగర్ ,వనపర్తి, ఆలంపూర్, దేవరకద్ర ,కొల్లా పూర్, అచ్చంపేట, ,జడ్చర్ల నియోజకవర్గాల నుంచి వచ్చిన వారు ఆయా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియో గించుకున్నారని తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలట్ ఓటి ంగ్ ప్రక్రియలో ఓటరు లిస్టులో పేర్లు చెక్ చేయడం, రిజిస్టర్‌లో పేరు నమోదు చేయడం, ఇంకు వేయడం, బ్యాలెట్ బాక్స్ లో బ్యాలట్ పేపర్ వేయడం కలెక్టర్ దగ్గర ఉండి పరిశీలించారు. పోలింగ్ రోజు ఎన్నికల నియమావళి ప్రకారం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ అపుర్వ చౌహాన్ , తహసీల్దార్ నరేందర్, జ్యోతి ,సరిత రాణి సిబంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ప్రతిజ్ఞ



జోగులాంబ గద్వాల :భారత దేశ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయి ంచారు. ఆదివారం ఐ.డీ .ఓ సీ సమావేశం హాల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు , ఉద్యోగు లతో ప్రతిజ్ఞ చేయించారు. భారత దేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వేచ్ఛను అంతస్తు (హోదా) లోను, అవకాశాలలోను సమానత్వంను , చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవంను, జాతిఐక్యమత్యను, అఖండతను తప్పక సంర క్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందదించుటకు సత్యనిస్థా పూర్వ కంగా తీర్మానించుకోని మనంగా రూ పొందించుకున్న భారత రాజ్యాంగాన్ని 1949, నవంబర్ 26న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము గా సమర్పించుకుంటున్నామని ఇందుకు కట్టుబడి ఉంటామని సత్యనిష్ట పూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు అపూర్వ చౌహాన్ స్థానిక (సంస్థలు) , రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు ఎం ఆర్ ఓ నరేందర్, జ్యోతి ,సరిత రాణి , ఎస్.సి కార్పొరేషన్ రమేష్ బాబు, సీపీఓ లక్ష్మన్, చేనేత జౌళి అధికారి గోవిం దయ్య,డీ. పీ.ఆర్.ఓ చెన్నమ్మలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించండి

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



అయిజ : మతోన్మాద బీజేపీని ఓడించి, వామపక్ష , లౌకిక శక్తులను గెలిపించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. అయిజ పట్టణంలో ఆదివారం జరిగిన హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికితంతంతంతంతంతంతంత ముఖ్య అతిథిగా ఏ వెంకటస్వామి హాజరై మాట్లాడారు. రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని ధ్వంసం చేసి ప్రజల మధ్య విధ్వేషాలు సృష్టిస్తున్న బీజేపీని, దాని మిత్రపక్షలను ఓడించాలని పిలుపు నిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేద ప్రజల పై భారం మోపుతున్న బీజేపీని గద్దెదించాలని కోరారు. బీజేపీ పాలనలో సమాజంలో ఆర్థిక, సామాజిక అసమానతలు విపరీతంగా పెరిగాయని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామంటున్న బీజేపీ, ఎందుకు కులగణన చేయడం లేదో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశం, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించకుండా ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు సృష్టించి ప్రజల భావోద్వేగాలతో చెలగాటం ఆడుతున్న బీజేపీ అత్యంత ప్రమాదకరమైనదని అన్నారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకొని తమకు మద్దతు ఇవ్వని తమ వెంట నడవని రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్న బీజేపీకి ఓటు అడిగే అర్హత లేదని ఎద్దేవాచేశారు. ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకులు తమకు అధికారం అప్పగిస్తే అయోధ్య దర్శనం ఉచితంగా చేయిస్తామని, ముస్లీం రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దా లుగా అన్ని కులాలు మతాలు,ఐక్యంగా ఉండి అధిప త్యానికి ధౌర్జన్యానికి, పీడనకు దోపిడీకి వ్యతిరేకంగా పోరా టాలు చేసిన ఈ గడ్డ ఇటువంటి విద్వేషాలను అంగీక రించదని అన్నారు. రాష్ట్రంలో సీపీఎం పోటీ చేస్తున్న 19 నియోజకవర్గాలలో కార్మిక వర్గం సీపీఐ(ఎం) అభ్యర్థులకు మద్దతు ఇస్తుందని, సీపీఐ(ఎం)ను గెలిపించి చట్ట సభలకు పంపాలని కోరారు.సీపీఐ(ఎం) అభ్యర్థులు గెలిస్తే కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. కమ్యూనిస్టులు లేని చట్టసభలు ఊహించ లేమని, వ్యక్తిగత విమర్శలకు తావులేకుండా ప్రజా సమస్య లపై పాలకులను ప్రశ్నించే సీపీఐ(ఎం) నాయకులను చట్టసభలకు పంపాలని కోరారు. బీజేపీని దాని మిత్ర పక్షలను ఓడించే శక్తులకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్, నాయకులు రాముడు, తిరుమలేష్, మద్దిలేటి, పరశురాముడు, వీరేష్, చిన్న నరసింహ, నాగరాజు,

కృష్ణన్న గెలుపు.. ప్రగతికి మలుపు

• జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి
• జాంపల్లి, నెట్టెంపాడులలో ప్రచారం



ధరూర్ : కృష్ణన్న గెలుపుతోనే గ్రామీణ ప్రాంతాలు, పల్లెల ప్రగతికి మలుపు అని జెడ్పీ టీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దరుర్ మండలంలోని జాంపల్లి, నెట్టెంపాడు గ్రామాలలో ధరూర్ జెడ్పీటీసీ పద్మావెంక టేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు గణపతి, ఫాతిమా, బీఆర్ఎస్ మహిళా మండాలధ్యక్షులు సుజాత, నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి, చేపట్టిన పథకాలను వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఏనాడు కూడా గ్రామాల అభివృద్ధి పై పట్టించు కోలేదని, బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చాకే గ్రామాల అభివృద్ధి ఊపందుకుందన్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, మిషన్ కాక తీయ చెరువుల మరమ్మతు, సీసీరోడ్లు, కాలువలు.. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నిరంతరం గ్రామంలో ఉంటూ, ప్రజల కష్టాలు తెలుసుకుంటూ గ్రామాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దారన్నారు. గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్లకృష్ణమోహన్ రెడ్డిని కారు గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..

ధరూర్ /గట్టు : మండల కేంద్రంలోని ముస్లిం ,రజక వీధుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ధరూర్‌లో డీ ఆర్. శివలీల విజయ్ కుమార్ ఎంపీటీసీ-1 ధరూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, వేయించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని మరోసారి ఆశీర్వదిం చాలని కోరారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించారు.

గట్టు : ఇంటింటి ప్రచారంలో బాగంగా మండలంలోని చాగదోనలో ఎంపీపీ జె.విజయ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్ని కల్లో గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహ న్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. గ్రామంలోని ఓటర్లను తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రైతు లకు 24 గంటల కరెంటు, ఇంటింటికీ మంచినీళ్లు, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఇలా అనేక సంక్షేమ పథకాలు మన తెలంగాణ ప్రభుత్వం ద్వారానే మనకు అందుతున్నాయని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి, వేయించి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలని గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మునిచంద్ర గౌడ్, సునంద శివప్ప , గుడిసె నరసింహులు, శేషాద్రి నాయుడు , యూత్ సభ్యులు , కార్యకర్తలు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నేటి ప్రియాంకగాంధీ సభను జయప్రదం చేయండి

• కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత

ధరూర్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో స్వర్గీయ ఇం దిరాగాంధీ మనవరాలు ప్రియాంక గాంధీ సోమవారం ఉదయం 11:00 గంటలకు మెలచెరువు చౌరస్తాలో జరిగే భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నలుమూలలా నుంచి పల్లె, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

• పాలమూరు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



కోస్గి : వెనకబడిన కొడంగల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమైందని పాలమూరు ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని సంపల్లీ గ్రామంలో ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్తు, రైతుబంధు, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, వంటి పథకాలతో రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. నరేందర్ రెడ్డి హాయంలోనే కోస్గి, కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రాలలో 50 పడకల ఆసుపత్రులు, మద్దూరులో 30 పడకల ఆసుపత్రులు ప్రారంభమయ్యాయన్నారు. రూ.8 కోట్లతో సయ్యద్ పహాడ్ దర్గా నుంచి ఏబీకే ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు వెడల్ పనులు, మహ బూబ్‌నగర్ -చించోలి నేషనల్ హైవే పనులు సైతం వేగంగా జరుగు తున్నాయన్నారు. కాంగ్రెస్ చేపట్టే 6 గ్యారంటీలు అమలు కావని అన్నారు. రైతుబంధు, దళిత బంధు, గృహలక్ష్మి వంటి పథకాలపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు రేవంత్ రెడ్డి ఫిర్యాదు చేశాడని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఈ నెల 28న రైతులందరికీ వారి ఖాతాలో రైతుబంధు డబ్బులు జమ కానున్నాయని అన్నారు. కారు గుర్తుకే ఓటేసి నరేందర్ రెడ్డిని మరో మారు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్ జనార్ధన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.